విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, జూలై 2024

తప్పు జరిగిందని నిర్ధారణ అయితే చర్యలు తప్పవు

- అన్ని కోణాల్లో విచారణ చేపట్టాం
- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

విశాలాంధ్ర - మిడుతూరు: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గ పగిడ్యాల మండల పరిధిలోని కొత్త ముచ్చుమర్రి మజారా గ్రామమైన ఎల్లాలకు చెందిన వాసంతి అనే బాలిక ఆచూకీ ఐదు రోజులైనా లభించలేదు. ముచ్చుమరి ఎత్తిపోతల పథకం కాలువలో బాలిక మృతదేహం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎస్డిఆర్ఎఫ్ బృందంతోపాటు గజ ఈత గాళ్లను రంగం లోకి దింపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ముచ్చు మర్రిలో గ్రామంలో ఐదు రోజుల క్రితం మైనర్ బాలిక వాసంతి అదృశ్యంపై ఘటన స్థలానికి చేరుకొని నంద్యాల జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. బాలిక తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పి, మీరు అధైర్యపడొద్దు, మీకు మేము, ప్రభుత్వం అండగా ఉంటామని బాలిక తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలిక అదృశ్యంపై మైనర్ బాలిక అదృశ్యంపై విచారణ కొనసాగుతోందన్నారు. కొందరు అనుమానిత వ్యక్తులను, పిల్లలు అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు. తప్పు జరిగిందన్న విషయం మాత్రం నిర్ధారణ అయితే చట్టపరంగా చాలా కఠినంగా వ్యవహరిస్తాం, ఎందుకంటే ఇలాంటి విషయాలు పునరావృతం కాకూడద న్నారు. ఈ విషయాన్ని చూస్తే మొత్తం రాష్ట్రమంతా చూస్తుందన్నారు. ఈ విషయం తల్లిదండ్రులకు ఓ గుణపాఠం కావాలని, అంతేకాక నాలుగు రోజుల నుండి బాలిక కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందంతో బాలిక ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతుందన్నారు. అన్నికోణాల్లో దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు. బాలిక అదృశ్యంలో నిందితులను ఎంతటి వారైనైనా వదిలేదే ప్రసక్తే లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం వాసంతి ఆడుకోవ డానికి వచ్చిన పార్కును పరిశీలించారు. వాసంతి అదృశ్యమైన తీరును ఎస్పీ రఘువీర్ రెడ్డి, కలెక్టర్ కు వివరించారు. పోలీసుల సూచనతో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక మత్స్య కారుల వలలతో తీవ్రంగా గాలించారు. మరోవైపు గజ ఈత గాళ్లను సైతం రప్పించి గాలింపు చేపట్టారు. అయినా బాలిక ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు మరోసారి నిందితులను గట్టిగా తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో పంపు హౌస్ సమీపంలో పడవేసినట్లు చెప్పడంతో ఆ ప్రాంతంలో సైతం గాలిస్తున్నారు.

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి : సీపీఐ

విశాలాంధ్ర - నందికొట్కూరు: ముచ్చుమర్రి గ్రామంలో ఎనిమి దేళ్ల బాలిక వాసంతిని అత్యాచారం చేసి, హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా నాయకులు వి.రఘురామ్మూర్తి, పట్టణ కార్య దర్శి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక నందికొట్కూరు పట్టణంలోని కేజీ రోడ్డుపై సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన సీపీఐ ప్రజాసంఘాలు వాసంతి కుటుంబానికి న్యాయం జరగాలని ప్రభుత్వం ఆదుకోవాలని రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాసంతి అనే బాలిక ఆచూకీ నాలుగు రోజులైనా లభించలేదన్నారు. అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు. దీంతో అసలు విషయం బయటకు వచ్చిందని, పాపం శుభం తెలియని చిన్నారి వాసంతిపై మానవ మృగాలు అత్యాచారం చేసి, హత్య చేసినట్లు అంగీకరించారని, మృతదేహాన్ని ముచ్చుమతి ఎత్తిపోతల కాలువలో పడేసామని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. దీంతో బుధవారం ఉదయం నుంచి పోలీసులు కాలువలో గాలింపు చర్యలు చేపట్టిన పాప ఆచూకీ లభించలేదని, ఉన్నతా ధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రజితమ్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, కిరణ్, మోష, ఐసా నాయకులు రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ..

విశాలాంధ్ర - అవుకు: మండలంలోని గుండ్ల సింగవరం, అవుకు3, అన్న వరం సచివాలయాలను మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయాలలో ఉద్యోగుల హాజరు, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. సచివాలయ పరిధిలోని శాఖల వారీగా జరుగుతున్న పనులను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి గ్రామస్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించాలని గ్రామస్థాయిలో పరిష్కారంగాని సమస్యలు ఏవైనా ఉంటే మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు మనోజ్, శ్రీనివాసులు, వీఆర్వో హేమల నాయక్ ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో ఆది వారం ఆడుకోవడా నికి బయటికి వెళ్లిన వాసంతి అనే బాలి కను మగ్గురు యువ లకు అత్యాచారం ఆపై, హత్య చేయడం దారుణమని ఏపీ మహిళా సమాఖ్య నాయకురాళ్ళ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య నాయకులు ముర్తుజాబీ, స్వాతిలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీ రోడ్డు హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు సయ్యద్ చాంద్ బాష, ఎస్.కె. చాంద్ బాష, లల్లు, ఖాదర్ వలీ, జాకీర్, అన్వర్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

జనాభాలో భారత్ మొదటి స్థానం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని స్థానిక స్టార్ యూత్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం సంస్థ అధ్యక్షులు సయ్యద్ చిన్న హసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పద్మావతమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ జనాభా దినోత్సవ పితామహుడు డాక్టర్ కేసి జక్రియ అని తెలపడం జరిగింది. భారతదేశం 2024లో ప్రపంచ జనాభాలో మొదటి స్థానంలో ఉందన్నారు. డాక్టర్ పద్మావతమ్మ మాట్లాడుతూ జనాభా నియంత్రణకు సంబంధించి చేపట్టవలసిన జాగ్రత్తలను మహిళలకు వివరించడం జరిగింది. సంస్థ సిబ్బంది జయరాజు, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

కన్న కొడుకే కాలయముడై..

విశాలాంధ్ర- పాణ్యం : మండల పరిధిలోని వడ్డు గండ్ల గ్రామంలో కన్న కొడుకే కాలయ ముడై మతిస్థి మితం లేక కన్న తల్లిని రోకలి కర్రతో చంపిన వైనం చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే నిందితుడు అంగజాలం మహేష్ గత కొంత కాలంగా మతిస్థిమితం లేక తాగుడుకు బానిసై కన్నతల్లి అయినా అంగజాల నాగ లక్ష్మమ్మ (58) రోకలి కర్రతో తలపై బాధడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పాణ్యం సీఐ నల్లప్ప, ఎస్సై అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త అంగజాల గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పంచనామ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు అంగజాల మహేష్ పోలీస్ స్టేషన్లో లొంగిపోవడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు.

సాగునీటి హక్కులు, ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా కృషి చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాయలసీమ సమగ్రాభివృద్ధిలో కీలకమైన సాగునీటి హక్కుల పరిరక్షణ, ప్రాజెక్టుల సాధన లక్ష్యంగా కృషి చేయాలని ఆళ్ళగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియకు రాయల సీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అఖిల ప్రియను ఆమె స్వగృహంలో బొజ్జా దశరథరామిరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. రాయల సీమ సమగ్రాభివృద్ధికి చేపట్ట వలసిన కీలక అంశా లను, సమగ్ర సమాచా రంతో కూడిన పత్రాన్ని సమితి నాయకులు ఎమ్మెల్యేకు అందచేసారు. రాయల సీమ సాగునీటి ప్రాజెక్టు లు సమర్థవంతంగా పనిచేయ దానికి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన వివిధ చట్టబద్ధమైన విధానపరమైన నిర్ణయాలు అమలు గురించి అఖిలప్రియకు బొజ్జా వివరించారు. శ్రీశైలం రిజర్వాయర్ కనీసం నీటి మట్టం 854 అడుగులుగా రూల్ కర్వ్, విద్యుత్ ఉత్పత్తికి నాగార్జునసాగర్ కు కేటాయించిన 264 టిఎంసీ లకు లోబడే విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాల అమలు అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావా లని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టులో పూడిక నివార ణకు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం 365 జీవో ద్వారా రాయలసీమలోని వివిధ ప్రాజెక్టుల కు సంబంధించిన 102 ప్యాకేజీలను అర్ధాంతరంగా నిలుపుదల చేయడంతో రాయలసీమలోని వివిధ ప్రాజెక్టుల కు జరిగిన నష్టాన్ని అఖిలప్రియకు వివరించారు. ఈ జీవో తో గోరుకల్లు రిజర్వాయర్ కు సంబంధించిన కీలకమైన నిర్మాణాలు ఆగిపోవడంతో, ప్రాజెక్టు పరిస్థితి ఆందోళన కరంగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. కెసి కెనాల్ పరిరక్షణకే గాకుండా లక్షలాది ప్రజల త్రాగునీటి సమస్యను గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం ద్వారా తీర్చవచ్చని రిజర్వాయర్ నిర్మాణా నికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా కృషి చేయాలని కోరారు. సాగునీటి హక్కుల అంశాలపై శాసన సభ్యురాలు సానుకూలంగా స్పందిస్తూ గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, చట్టబద్ధమైన హక్కులు అమలు తదితర విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతానని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షులు వై.యస్.రెడ్డి, కార్యవర్గ సభ్యులు జాఫర్ రెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో ప్రభుత్వం సబ్సిడీతో అందించే బియ్యము, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని తాహసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు ప్రజలు పడే ఇబ్బందులను గమనించక తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడారన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజల పరిస్థితులను ఆలోచించి నిత్యవసర వస్తువులను తక్కువ ధరకే ప్రజలకు అందించేలా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నెలకు ఒకసారి ప్రతి కుటుంబానికి ఒక కిలో కంది బేడలు, 5 కిలోల సోనా మసూరి బియ్యం చొప్పున ప్రజలకు మార్కెట్ యార్డులో అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని నిత్యవసర వస్తువులను అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణ, సిబ్బంది సురేష్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మార్కెట్ యార్డ్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి సోమశేఖర్ రెడ్డి, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు రాజగోపాల్ రెడ్డి, పరమేశ్వరరెడ్డి, వెంకట నరసయ్య, వెంకటపతి, మిల్లర్లు, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాష, టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, సోముల శేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, రామాచారి, హుస్సేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతు బజార్లలో సోనామసూరి బియ్యము, కందిపప్పు ధాన్యాలను సరసమైన ధరలకు వినియోగదారులకు విక్రయిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. గురువారం పద్మావతినగర్‌లోని రైతు బజారు, టెక్కె మార్కెట్ యార్డులోని రైతు బజారులలో నంద్యాల జిల్లా హెూల్సేల్ మండి మర్చంట్ అసోసియేషన్ సౌజన్యంతో నాణ్యమైన సార్టెక్స్ కందిపప్పు, కర్నూలు సోనా మసూరి బియ్యాన్ని సరసమైన ధరలకు విక్రయించే ప్రత్యేక కౌంటర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులు అధికంగా ఉన్న నేపథ్యంలో రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించి సోనా మసూరి బియ్యం, కందిపప్పులను సరసమైన ధరలకు అందివ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ మేరకు దేశ వాలి రకం కందిపప్పు కిలో రూ.160, స్టీమ్డ్ సోనామసూరి బియ్యం కిలో రూ.49, సోనా మసూరి బియ్యం కిలో రూ.48ల చొప్పున వినియోగదారులకు విక్రయిస్తున్నామన్నారు. రైతు బజార్ లోని కౌంటర్లలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు వినియోగదారుల సౌకర్యం విక్రయిస్తామన్నారు. నంద్యాల పట్టణంలోని రెండు కేంద్రాలతో పాటు ఆత్మకూరు, డోన్, ఆళ్లగడ్డ పట్టణాలలోని రైతు బజార్లో కూడా ప్రత్యేక కౌంటర్లు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక కేజీ కందిపప్పు, ఐదు కేజీల బియ్యం కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించామన్నారు. జిల్లాలోని వినియోగదారులందరూ తమ ఆధార్ కార్డుతో పాటు క్యారీ బ్యాగ్ తీసుకొని కౌంటర్లలో నిత్యవసర సరుకులు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకట రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, రైస్ మిల్, దాల్మిల్, రిటైలర్లు, హెూల్సేల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వాసంతిని చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - నంద్యాల : పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో ఈనెల 7వ తేదీ ఆదివారం ఆడుకోవటానికని బయటికెళ్లిన 5వ తరగతి చదువుతున్న వాసంతి అనే తొమ్మిదేళ్ల బాలికను చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు డి.నారాయణమ్మ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని ఏవో వెంకటేశ్వర్లుకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు డి.నారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి.లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీలమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గురు యువకులు పాపకు చాక్లెట్ ఇచ్చి బండిని ఎక్కిచ్చుకుపోవడం ప్రత్యక్షంగా కొంతమంది చూడడం జరిగిందని, రాత్రి అయినా తిరిగి రాకపోవటంతో సోమవారం అదే గ్రామంలో ఉన్న పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేస్తే పట్టించుకోకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ వారిని వేడుకుంటే పోలీస్‌లు స్పందించడం అత్యంత హేయమైందన్నారు. ఇంతటి క్రూరత్వానికి పాల్పడిన దుండగులను ప్రజల సమక్షంలో కఠినంగా శిక్షిస్తే నేరాలు తగ్గుతాయని, అలాకాకుండా జైల్‌లో పెట్టడం వల్ల ఏలాంటి ఫలితం ఉండదని, సమాజంలో ఇంకా ఎంతమంది మహిళలు, చిన్నారులు బలి కావలసి వస్తుందని, దుండగులను తక్షణం బహిరంగంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

435 ఈవీఎంలు బెంగళూరుకు తరలింపు

విశాలాంధ్ర - నంద్యాల: సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈవీఎంలలో పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను బెంగళూరుకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. గురు వారం టెక్కె మార్కెట్ యార్డ్‌లో భద్రపరిచిన ఈవీఎం గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పనిచేయని ఈవీఎంలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున రియాజ్ బాష, బిజెపి తరపున కె.చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శివరాంరెడ్డి, వైసిపి తరపున సాయిరాం రెడ్డి, సిపిఎం తరపున నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెంగళూరు బెల్ కంపెనీ నుండి వచ్చిన ఈవీఎంలలో పనిచేయని ఈవీఎంలను బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సాంకేతిక లోపం కారణంగా పనిచేయని ఈవీఎంలు, రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు, ట్రైనింగ్లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, మాక్ పోల్ డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, కమీషనింగ్ లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, ఫస్ట్ లెవెల్ చెక్ లో పనిచేయని బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్‌లు మొత్తం కలిపి 435 ఈవీఎంలను గుర్తించామని వీటన్నింటినీ స్కాన్ చేసి ఈనెల 22 న బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్టియు జిల్లా మొదటి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ నంద్యాల జిల్లా అధ్యక్షులు మౌలాలి పిలుపునిచ్చారు. గురువారం ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లా మొదటి కార్యవర్గ సమావేశాన్ని 13వ తేదీ శనివారం బేతంచర్ల పట్టణంలో నిర్వహించ తలపెట్టామని, ఎస్టియు మండల, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యవర్గసభ్యులు ఎస్టియు శ్రేణులు, ఉపాధ్యాయులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మౌలాలి, ఆజాం బేగ్ తెలిపారు. విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే, ఎస్టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సాయి శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డిలు హాజరవుతారని, ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సమస్యలపై సందేహాలపై సమాధానాలను నివృత్తి చేస్తారని, కనుక అధిక సంఖ్యలో ఎస్టీయూ శ్రేణులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఇవి గోపాలకృష్ణ, నంద్యాల మండల బాధ్యులు రామిరెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, ప్రభాకర్ మధుసూదన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర- చాగలమర్రి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మోమిన్ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో మోమిన్ 581 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచిందన్నారు. మోమిన్ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం హర్షనీయమని అన్నారు. అనంతరం ట్రిపుల్ ఐటికి ఎంపికైన మోమిన్‌ను హెచ్ఎం విజయలక్ష్మి,ఉపాధ్యాయుల బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

మన్నే నాయక్ తండా సర్పంచ్‌గా వెంకటలక్ష్మి బాయి

విశాలాంధ్ర- అవుకు: మండలంలోని మన్నే నాయక్ తండా సర్పంచ్‌గా వెంకటలక్ష్మి బాయిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియమించినట్లు మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో మల్ రెడ్డి నుండి సర్పంచ్‌గా నియామక పత్రాన్ని వెంకటలక్ష్మి బాయి అందుకున్నారు. గతంలో సర్పంచ్‌గా పనిచేస్తున్న దేవి బాయి అనారోగ్య కారణం వలన దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో డిపిఓ ఆదేశాల మేరకు వెంకటలక్ష్మి బాయిని మన్నే నాయక్ తండా సర్పంచ్‌గా విధులు నిర్వహించవలసిందిగా ఆదేశాలు రావడం జరిగింద,ని ఆ మేరకు గురువారం నుండి మన్నే నాయక్ తండా సర్పంచ్‌గా వెంకటలక్ష్మి బాయి కొనసాగుతారని అన్నారు.

స్వయంకృషితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ముందుకు సాగాలని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని టీబి రోడ్డులో దొర్నిపాడు గ్రామానికి చెందిన ఆవుల రాముడు ఏర్పాటు చేసుకున్న పాపులర్ షూ మార్ట్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరిగెల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు అవకాశం ఉన్నంతలో తమకున్న నైపుణ్యాన్ని బట్టి తక్కువ పెట్టుబడి తో వ్యాపారాలు ఏర్పాటు చేసుకుంటే తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబానికి న్యాయం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - నందికొట్కూరు: ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చిన్నారి వాసంతి అదృశ్యమై ఐదు రోజులు అవుతుందని, చిన్నారి ఆచూకీ కై గాలింపు చర్యలు ముమ్మరం చేసి కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు కోరారు. ప్రత్యేక దర్యాప్తు సంస్థచే విచారణ జరిపించి సంఘటనకు కారణమైన ఎంతటివారినైనా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిని, జిల్లా ఎస్పీ రఘువిరా రెడ్డిని శుక్రవారం ఆయన విన్నవించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పగిడాల మండలం ముచ్చుమరి గ్రామంలో మైనర్ బాలిక వాసంతిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు వాసంతిపై లైంగిక దాడి, హత్యను ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు గోపాల్, నరసింహులు పెద్దయ్య, సూర్యనారాయణ, టైలర్ వెంకటరాముడు హరికృష్ణ తదితరుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. వాసంతి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వాన్ని ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఇలాంటి అమానుష ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ముక్కుపచ్చలరని బాలికను హత్య చేసిన నిందితులను ఎన్కౌంటర్ చేస్తేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగు తుందని, మరొకరు ఇలాంటి ఘటనలకు పాల్పడ్డారని వారు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, జూలై 2024

14న కోడుమూరులో రైతుసంఘం జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర– ఎమ్మిగనూరు : జూలై 14న కోడుమూరులో ఏపీ రైతుసంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ తెలిపారు. గురువారం ఎమ్మిగనూరులో ఏపీ రైతుసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పంన్నగౌడ్ మాట్లా డుతూ 14న జిల్లా కౌన్సిల్ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రైతు నాయకులు రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్లు సమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు. కేంద్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి కూటమి, రాష్ట్రంలో టీడీపీ, జనసేన ,బిజెపి కూటమి ప్రభుత్వాలు వ్యవసాయమును నమ్ముకున్న రైతులకు అండగా ఉంటారని ఆశిద్దామన్నారు. ప్రస్తుతం పరిస్థితులు రైతులకు అనుకూలంగా లేవని, దశాబ్ద కాలంగా గత ప్రభుత్వాల వైఫల్యాల కారణంగా ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి, అనావృష్టి వల్ల వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. రైతులు రుణభారం పెరిగి ఆత్మహత్య చేసుకుంటు న్నారన్నారు. డాక్టరు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కెసి జబ్బర్, బీటీ చిన్నాన్న, ఏఐటీయూసీ తాలూకా నాయకులు వీరేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సుంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హమాలి వర్కర్స్ యూనియన్ కార్మికుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర – కోడుమూరు: హమాలి వర్కర్స్ యూనియన్ కార్మికులందరూ గత నెల కిందట గుండె పోటుతో మరణించిన హమాలి కార్మికుడైన రంగడు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి చేయూత నిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పెద్దబజారి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ చేతులమీదుగా కార్మికులందరూ కలిసి పోగు చేసిన నగదు పదివేలు రంగడు తల్లి శివమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కోడుమూరులో హమాలి కార్మికులు అనారోగ్యం, ప్రమాదవశత్తు గురై చనిపోయిన వారి కుటుంబానికి హమాలి వర్కర్స్ యూనియన్ తరఫున ఆర్థిక సహాయం అందించడం ఆనవాయితీగా ఏర్పడిందని, ఇది నిజంగా కోడుమూరు హమాలీ కార్మికుల ఐకమత్యత, ఆదుకునే విధానం గొప్పగా ఉందని కార్మికులను అభినందించారు. కార్మికులకు ప్రభుత్వాల తరఫున ఎటువంటి భద్రత లేదని, సమగ్ర చట్టం లేదని తెలిపారు. కొత్త ప్రభుత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే హమాలీ కార్మికులు ఉన్నారో వారందరిని గుర్తించి, వారికి సమగ్ర భద్రత చట్టాన్ని అమలుచేసి వారికి పెన్షన్లు, ఇల్లు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. హమాలీ వృత్తిలో కార్మికులు అతి చిన్న వయసులోనే అనారోగ్యాల పాలవుతున్నారని, నిరంతరం ప్రమాదాలతో కూడుకున్న పనిలో వారు నిమగ్నై ఉంటూన్నారని గుర్తు చేశారు. చాలామంది ఎత్తడం, దించడం వంటి పనులు చేసేటప్పుడు ప్రమాదాలకు గురై కాలు,చేతులు పోగొట్టుకున్న వాళ్ళు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఏఐటియుసి, కార్మిక సంఘాలైన అందరూ ఐకమత్యంతో ముందుకొచ్చి ఆర్థికసాయం అందించేందుకు పనిచేసున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మధు, హమాలీ కార్మికులు శివుడు, సుంకన్న, కృష్ణ, చిన్నబజారి, చిన్నరాముడు, పెద్దరాముడు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన కర్నూలు ఎంపీ

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగర పాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ గురువారం నగరపాలక కార్యాలయంలో తొలిసారి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీకి కమిషనర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, నగరానికి సంబంధించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం నగరంలో చేపట్టిన అభివృద్ధి, పలు సమస్యలపై ఎంపీ, కమిషనర్ చర్చించారు.

అక్రమంగా ఉన్న బంకులు తొలగింపు

విశాలాంధ్ర-ఆలూరు : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ శాఖ ఆలూరు నందు సర్వే నెంబర్ 740/బిలో 39 సెంట్లు ఆదోని, ఆలూరు ప్రధాన రహదారి ఉంది. ఈ స్థలం 30 ఏళ్ల నుండి మా ఆధీనంలో ఉందని, ఈ సంఘపు శాఖ స్థలంలో అక్రమంగా బంకులు వేసుకున్నారు. గత కొన్ని రోజుల నుండి దౌర్జన్యంగా బంకులు వేసుకున్న వారిని పలుమార్లు హెచ్చరించిన పెడిచేవున పెట్టి బంకులు తీయలేదు. దీంతో గోడౌన్లకు వచ్చే లారీలు కార్యాలయంలోకి రావడానికి కష్టంగా ఉండేది. బంకులు తొలగించాలని మూడుసార్లు నోటీసులు, రసీదులు ఇచ్చినా స్పందించ లేదు. దీంతో జాయింట్ కలెక్టర్ మౌర్య రెడ్డి ఆదేశాల మేరకు గురు వారం రోజున జేసీబీ సహాయంతో 13 బంకులు తొలగించామని కేడీసీఎంఎస్ జిల్లా మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ బసవన్న గౌడ్, పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ తనిఖీ

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌ను మండల విద్యాధికారులు తనిఖీ చేశారు. ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు శ్రీ చైతన్య స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన మండల విద్యాధికారులు తిమ్మారెడ్డి, రమేష్‌లు పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను, బుక్ స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యశోద గార్డెన్ స్కూల్ గుర్తింపు ఉన్న పాఠశాలను, శ్రీ చైతన్య స్కూల్ అని చెప్పుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా స్టోర్ చేసిన పాఠ్యపుస్తకాల రూమును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నరేష్, సోమన్న, గోవిందు, రవి, లక్ష్మణ స్వామి నాయుడు, ముని తదితరులు పాల్గొన్నారు.

బాలికను హత్య చేసిన నిందితులను ఉరి తీయాలి

విశాలాంధ్ర - పెద్ద కడబూరు : పగిద్యాల మండలంలోని మచ్చు మర్రి గ్రామంలో 8 ఏళ్ల చిన్నారి వాల్మీకి వాసంతిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను తక్షణమే ఉరి తీయాలని గురువారం మండల కేంద్రమ్కైన పెద్దకడబూరు గ్రామంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. స్తానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న వాల్మీకి విగ్రహం దగ్గర నుండి గ్రామ పురవీధుల గుండా వాసంతిపై ఆఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి ఏకంగా ఉరి తీయాలని నినాదాలు చేశారు. వాసంతి చదివే పాఠశాలలోని 6, 7 తరగతులు చదువుతున్న అబ్బాయిలు అత్యాచారం చేసి తర్వాత హత్య పాల్పడి తల్లిదండ్రులకు గుండె కోత మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులోని నిందితులను తక్షణమే ఉరి తీయాలని, అప్పుడే మరొకరు ఇలాంటి ఆఘాత్యాలకు పాల్పడరని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బసలదొడ్డి ఈరన్న, దశరథ రాముడు, తలారి అంజీ, మొట్రు ఈరన్న, రంగస్వామి, ఓబులేష్, హనుమన్న, లక్ష్మన్న, వెంకటేష్, చిన్న, తోక వీరాంజనేయులు, భగవంతప్ప, మహేష్, అధిక సంఖ్యలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర – హొళగుంద : మండల కేంద్రలో ప్రభుత్వ భవనంలో ఎస్ సి బాలుర వసతి గృహాన్ని టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లిఖార్జున గురువారం తెలిపారు. వైసీపీ ప్రభుత్వం విద్యార్థులు తక్కువ ఉన్నారనే భావనతో మూసి వేసిందన్నారు. మరల ఈ ప్రభుత్వంలో పునఃప్రారంభం చేయాలి అని మండల తహశీల్దార్ ప్రసాద్‌కి ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు మల్లికార్జున, నాగరాజు వినతిపత్రం అందజేశారు.

ప్రజా సమస్యలపై చర్యలు తప్పవు

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో అందజేస్తాం
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు పూనుకోవాలి
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

విశాలాంధ్ర -కల్లూరు: ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు నిత్యం సేవలు చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు బోయ శారద అధ్యక్షత వహించి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో పాలుపంచుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ఎప్పటికప్పుడు స్పందిస్తూ మెరుగైన వైద్యం అందించాలని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నియోజవర్గంలో ఆయా ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు శరవేయంగా జరుగుతున్నాయని వాహనదారులు ప్రజలు సమన్వయం పాటించి పనులకు సహకరించాలని గత ఐదేళ్ల కాలంలో రోడ్లు గుంతల మయంగా మారి వాహనాల రాకలపోకలకు తీవ్ర అంతరాయం కలిగేదని వాటి నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్ల నిధులు వేచించి రహదారణ నిర్మాణాలు మరమ్మతులు చేపడుతు న్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై పరిష్కార దిశగా ముందుకెళ్లాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన బుద్ధి చెబుతామని వెల్లడించారు. మండలంలో వివిధ శాఖలలో పనిచేసే అధికారులు సత్ప్రవర్తనతో మెలిగి అభివృద్ధి పదం వైపు అడుగులు వేయాలని ప్రజలు ఏ సమస్యలు వచ్చినా నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవచ్చని ఆమె హామీ ఇచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో వీధిలైట్లు మంచినీరు డ్రైనేజీ తదితర సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హాయంలో సర్పంచుల నిధులను పక్కదోవ పట్టించి గ్రామాల అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ఎన్నికల విధుల కోసం వచ్చిన అధికారులు ఎన్నికల సమయంలో ఎంతగానో పాటుపడి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తు కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు కార్డుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర – కోడుమూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం కౌలు రైతులకు కౌలు కార్డులు మంజూరు చేసే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని మండల తహసిల్దార్ గుర్రప్ప అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసే ప్రక్రియపై వీఆర్వోలు, వీఏఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టాదారు రైతుల కుటుంబంలోని సొంత బంధువులకు కార్డులు మంజూరు చేయరాదన్నారు. 11వ తేదీన కోడు మూరులోని 1,2,3 సచివాలయాల రైతులు, 12న ప్యాలకుర్తి-1,2 సచివాలయలు, వెంకటగిరి గ్రామా ల్లో, 15న కోడుమూరు 4,5 సచివాలయాలు,16న వర్కురు-1,2 సచివాలయాలతో పాటు ఆమడగుంట్ల గ్రామ సచివాలయం, 18న పులకుర్తి-1,2 సచివాలయాలు, కళ్లపరి గ్రామం,19న గోరంట్ల-1,2, లద్దగిరి-1,2 సచివాలయాలు, 20వ తేదీన అనుగొండ, ఎర్రదొడ్డి గ్రామాల సచివాలయాలు, 22వ తేదీ ముడుమలగుర్తి సచివాలయాల్లోని రైతులకు షెడ్యూల్ ప్రకారం కౌలు కార్డులు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామాంజనేయులు, వీఆర్వోలు నారాయణ, ఎల్లప్ప, పరమేశ, బీరప్ప, మహేష్, వెంకటేశ్వర్లు, జయరాముడు, వెంకట రాముడు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌గౌడ్ అకాల మరణం తీరనిలోటు

విశాలాంధ్ర – కర్నూలు : ఆంధ్రప్రదేశ్ తెలుగు నాడు కల్లు గీత కార్మిక సంఘం అధికార ప్రతినిధిగా, ఆంధ్రప్రదేశ్ తెలుగు నాడు కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా పనిచేసిన దేవరపు ప్రతాప్ గౌడ్ ఆకాల మరణాం గౌడ సంఘానికి తీరనిటని గౌడసంఘం నాయకులు కొనియాడారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వాకా వెంకటేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా దేవరపు ప్రతాప్ గౌడ్ చిత్రపటానికి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్‌లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్,వాకా వెంకటేశ్వరరావు గౌడ్ లు మాట్లాడుతూ దేవరపు ప్రతాప్ గౌడ్ గారు గత 30 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీలో గౌడ వెనుకబడిన వర్గాల తరఫున పోరాటం చేస్తూ, వారికి అండగా ఉంటూ, అనేక సంక్షేమ పథకాలు రావడానికి కృషి చేశారన్నారు. 2014 నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ తెలుగు నాడు కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా పనిచేస్తూ బీసీ కార్పొరేషన్ ద్వారా గౌడ సంఘీయులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీతో కూడిన రుణాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించిన నాయకుడన్నారు. చంద్రబాబుకి అత్యంత నమ్మకస్తునిగా, పార్టీకి అంకితభావంతో పనిచేశారన్నారు.కర్నూలు జిల్లా వాసిగా ఉంటూ బీసీల అభివృద్ధికి కృషి చేశాడని ,జగన్ రెడ్డి పాలనలో బీసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బీసీల తరఫున పోరాటం చేశారన్నారు.ప్రతాప్ గౌడ్ లేని లోటు పార్టీకి తీరని లోటు అని, ఆయన అకాల మరణానికి చింతిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉయ్యూరు నరసింహారావు, పామర్తి కిషోర్ బాబు,శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, పి వెంకట్రావు, రాచమల్లు రామచంద్రయ్య, పామర్తి సురేంద్ర, కంచర్ల వెంకటేశ్వరరావు, నారగాని వెంకటేశ్వరరావు, ఉయ్యూరు కృష్ణ ప్రసాద్, ఆర్ పద్మనాభం, పామర్తి గోవిందు, తారా సైదులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే కందిపప్పు, బియ్యం, పంపిణీకి శ్రీకారం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో సరసమైన ధరలలో నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈరోజు నుండి విక్రయించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సి.క్యాంప్ సెంటర్‌లోని రైతు బజార్ లో సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల ప్రత్యేక కౌంటర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని, రైతు బజార్, సి క్యాంప్ సెంటర్, రైతు బజార్, వెంకటరమణ కాలనీ, రైతు బజార్, ఆదోని, మండి మార్కెట్ కర్నూల్ అర్బన్, మోర్ మార్కెట్, కర్నూలు, డి.మార్ట్, కర్నూలు, స్పెన్సర్స్ కర్నూలు, జ్యోతి మాల్, కర్నూలు, రిలయన్స్, కర్నూలు, మొత్తము 9 సెంటర్లలో ఈరోజు నుండి విక్రయాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కౌంటర్ల ద్వారా కొనుగోలు చేసే వినియోగదారులు ఆధార్ కారు, రేషన్ కార్డు తీసుకొని రావాలని, ఒక్కొక్కరికి కేజీ కందిపప్పు, ఐదు కేజీల బియ్యం, ఇస్తారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమునకు సహకరించిన మిల్లర్లకు,మండిబజార్ వర్తకులకు సూపర్ బజార్ల వారికి ప్రభుత్వం తరఫున జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, డిఎస్ఓ కెవిఎస్ఎం ప్రసాద్, మార్కెటింగ్ ఎడి నారాయణమూర్తి, కల్లూరు తహసిల్దార్ మునివేలు, ఏఎస్ఓ రామాంజ నేయులు, ఎస్టేట్ అధికారి హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బకాయి చెల్లించాలి : జె.లళితమ్మ

విశాలాంధ్ర – కర్నూలు : అంగన్‌వాడీలకు ప్రభుత్వ చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ అంగన్‌వాడి వర్కర్స్ అం డ్ హెల్పర్స్ అసోషియోషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జే లళితమ్మ కోరారు. గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటలక్ష్మమ్మకి ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్ మునెప్పలతో కలసి ఆమె వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ నుండి ఇప్పటిదాకా వైయస్సార్ సంపూర్ణ పోషణ బిల్లులు, రానందున అంగన్వాడి వర్కర్స్ చేతి నుండి గ్యాస్, ఆకుకూరలు, కూరగాయలు ,పోపు దినుసులు తెచ్చి నిర్వహించడం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల అద్దెలు, కరెంట్ బిల్లులు, ఈవెంట్ బిల్లులు, చెల్లించాలన్నారు. కర్నూలు జోన్ అంగన్వాడి సెంటర్ల వర్కర్స్, హెల్పర్స్ ఖాళీలకు సంబంధించి ఇంటర్వ్యూలు జరిపారని, తాత్కాలికంగా ఆర్డర్స్ వేయడం ఆపారని, వెంటనే సెలెక్ట్ అయిన వారి జాబితాను ప్రకటించి ఆర్డర్స్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఆర్డర్స్ ఇవ్వనందుకు సెంటర్ల నిర్వహణ ఇబ్బందిగా ఉందన్నారు.

ఉర్దూ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు 20 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో 2024 -2025 విద్యా సంవత్సరానికి నాలుగ్గేళ్ల హానర్స్ డిగ్రీ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు ఓఏఎండీసీ పోర్టల్ ద్వారా ఫేస్ -1 కింద దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువును ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు గురువారం తెలిపారు. యూనివర్సిటీలో బి.ఏ.ఎకనామిక్స్ హానర్స్, బి.కామ్. కంప్యూటర్ అప్లికేషన్స్ హానర్స్, బి.ఎస్సి.కంప్యూటర్ సైన్స్ హానర్స్ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చన్నారు. ఆన్ లైన్ ద్వారా విద్యార్థులు ఈ నెల 20 వ తేదీ వరకు ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ నెల 23 వ తేదీ నుండి 26వ తేదీలోగా విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్స్‌లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ నెల 31న విద్యార్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. ఆగస్టు 1 వ తేదీన విద్యార్థులు కళాశాలలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని, అదే రోజు నుండి కళాశాల తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇతర వివరాలకు 7993422489, 9490494532, 8520017815 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు తెలిపారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో జనాభా నియంత్రణ పై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతివేగంగా జనాభా పెరుగుతున్న రెండవ దేశంగా భారతదేశం భారతదేశం నిలిచిందని, ఇది నియంత్రించకపోతే ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధిక సంతతి వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరుల కొరతతో నిరక్షరాస్యత శాతం పెరుగుతుందన్నారు. మూఢ నమ్మకాలతో కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించక పోవడం వల్ల అనేక అనర్థాలు కలుగుతున్నాయని తెలిపారు. సరైన పోషక ఆహారం అందించలేక తల్లి, పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నా రన్నారు. యువతీ యువకులతో జనాభా నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు.

ఎమ్మెల్యే ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - పెద్ద కడబూరు : మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశానికి హాజరై ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గు చేటుగా ఉందని టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు దశరథ రాముడు, తలారి అంజీ విమర్శించారు. గురువారం మండల కేంద్రమ్కెన పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హనుమాపురం, హెచ్ మురవణి గ్రామాలలో ఎంపీటీసీలు, చిన్నతుంశం గ్రామ సర్పంచుల విషయంలో అధికారులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా అని, అప్పుడు ప్రోటోకాల్ గురించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటేనే ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ గుర్తుకొస్తుందా అని ఎద్దేవా చేశారు. ప్రోటోకాల్ పై అధికారులను బెదిరించడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామి, ఓబులేష్, హనుమన్న, తోక వీరాంజనేయులు, భగవంతప్ప, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ బాధితు రాలైన బాలి కకు న్యాయం చేయా లని గురువారం ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో మహిళా నాయకురాళ్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జరిదొడ్డి సుధాకర్ చేతిలో అత్యాచారానికి గురైన బాలికకు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం ఇచ్చి, ప్రభుత్వం నుంచి పరిహారం ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ మహిళా సమాఖ్య నగర నాయకులు ఆశా బేగం నాగేశమ్మ, సోఫియా, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, ఆదిలక్ష్మి, నాగరాజు, మహేష్‌లు ఉన్నారు.

కర్ణాటక అక్రమ మద్యాన్ని అరికట్టడమే అజెండా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కర్ణాటక ప్రాంతం నుంచి తరలించే అక్రమ మద్యాన్ని అరికట్టేందు కే యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని ట్రైనింగ్ డిఎస్పి ధీరజ్, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, అడిషనల్ ఎస్పీ సెబ్ నాగరాజు ఉత్తర్వుల మేరకు, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి పర్యవేక్షణలో గురువారం కర్ణాటక అక్రమ మద్యం రవాణా, అమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని మండలంలోని సంతే కుల్లూరు గ్రామ బస్టాండు వద్ద ఆస్పరి మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఆరేకంటి బోయ భీమలింగ,చిన్నప్పలు కర్ణాటక రాష్ట్రం నాగరహాల్ గ్రామం నుంచి వైన్ షాప్ లో ఆరు బాక్సులను కొని ఏపీ39యూకే6408 ఆటోలో తరలిస్తుండగా ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు,పెద్ద తుంబలం స్టేషన్ ఎస్ఐ చిన్న పీరయ్య లు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా పట్టుబడిన అక్రమ మద్యాన్ని స్వాధీన పరుచుకుని ఆటోను సీజ్ చేశారు. మాధవరం రోడ్డులోని కోసిగి క్రాస్ వద్ద కోసిగి గ్రామానికి చెందిన గోపాల్ 6 లిక్కర్ బాక్సులను ఏపీ21ఎస్ 0246టీవీఎస్ స్టార్ స్పోర్ట్స్ ద్విచక్ర వాహనంపై తరలిస్తూ పెద్ద తుంబలం గ్రామానికి చెందిన బోయ గోవిందు అనే వ్యక్తికి అమ్మేందుకు ఇంటిముందు 2లిక్కర్ బాక్సులను ద్విచక్ర వాహనంపై పెట్టుకుని ఉండగా దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం-14 బాక్సులను, ఆటో, ద్విచక్ర వాహనాన్ని స్వాదినపరుచుకున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 12, జూలై 2024

14న కోడుమూరులో రైతుసంఘం జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర– ఎమ్మిగనూరు : జూలై 14న కోడుమూరులో ఏపీ రైతుసంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ తెలిపారు. గురువారం ఎమ్మిగనూరులో ఏపీ రైతుసంఘం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. పంన్నగౌడ్ మాట్లా డుతూ 14న జిల్లా కౌన్సిల్ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రైతు నాయకులు రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్లు సమితి సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు. కేంద్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి కూటమి, రాష్ట్రంలో టీడీపీ, జనసేన ,బిజెపి కూటమి ప్రభుత్వాలు వ్యవసాయమును నమ్ముకున్న రైతులకు అండగా ఉంటారని ఆశిద్దామన్నారు. ప్రస్తుతం పరిస్థితులు రైతులకు అనుకూలంగా లేవని, దశాబ్ద కాలంగా గత ప్రభుత్వాల వైఫల్యాల కారణంగా ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి, అనావృష్టి వల్ల వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. రైతులు రుణభారం పెరిగి ఆత్మహత్య చేసుకుంటు న్నారన్నారు. డాక్టరు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కెసి జబ్బర్, బీటీ చిన్నాన్న, ఏఐటీయూసీ తాలూకా నాయకులు వీరేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సుంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ పనులు కల్పించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఉపాధి పనులు కల్పించడంలో జిల్లా వెనుకబడి ఉంది..అర్హులైన పేదలందరికీ పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష డ్వామా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, ఉపాధి హామీ పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ పథకం అమలుపై లోతుగా సమీక్షించారు. వలసల నివారణ దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు పనులు కల్పించడం అన్నది చాలా ముఖ్యమైన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి పనుల కల్పనలో జిల్లా చాలా వెనుకబడి ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబానికి సగటున ఉపాధి కల్పనలో కర్నూలు జిల్లా 26.93 శాతంతో 25వ స్థానంలో ఉందని, పనిదినాలు కల్పించడంలో 99 శాతంతో 15 వ స్థానంలో ఉందని, రాయలసీమ ప్రాంతమైన కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ పనులు కల్పించడంలో వెనుకబడి ఉంటే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. వలసలు వెళుతున్న ఆలూరు నియోజకవర్గం లోని హాలహర్వి, ఆస్పరి మండలాలతో పాటు తుగ్గలి, కోడుమూరు, వెల్దుర్తి, కృష్ణగిరి, నందవరం మండలాలలో కూడా తక్కువ శాతం పనులు కల్పించారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. కృష్ణా జిల్లా లో 193, పార్వతీపురం మన్యం జిల్లాలో 164 శాతం పనులు కల్పిస్తే, ఎంతో అవసరం ఉన్న కర్నూలు జిల్లాలో 99 శాతం మాత్రమే కల్పించ డమేంటి అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. 200 శాతం ఉపాధి కల్పన దిశగా లక్ష్యాలు పెట్టుకుని పని చేయాలన్నారు.. ఏపిడిలు గ్రామాలకు వెళ్లి, అన్ని గ్రామాల్లో పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఇనాక్టివ్ గా ఉన్న లక్ష 50 వేల జాబ్ కార్డులు ఏ కారణం చేత ఇనాక్టివ్ అయ్యాయో తెలుసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వలసల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వలసలు వెళుతున్న గ్రామాల్లో ఏ కార్యక్రమం చేస్తే రైతులకు, కూలీలకు లబ్ధి కలుగుతుంది, వలసలు వెళ్లే అవసరం లేకుండా చేయగలమో అధ్యయనం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద, లేదా ఇతర జీవనోపాధుల కల్పన ద్వారా వలసకి వెళ్లి సంపాదించిన మొత్తాన్ని ఇక్కడే సంపాదించే విధంగా ఏమి చేయగలం అని ఏపీడీలు గ్రామాలకు వెళ్లి సర్వే చేపట్టి, ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. వలసలు వెళ్లే ప్రతి మండలానికి ఒక ఇన్చార్జిని నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్మోహన్, డ్వామా ఏపిడిలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు 20 వరకు పొడిగింపు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో 2024 -2025 విద్యా సంవత్సరానికి నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు ఓఏఎండీసీ పోర్టల్ ద్వారా ఫేస్ -1 కింద దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువును ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు గురువారం తెలిపారు. యూనివర్సి టీలో బి.ఏ.ఎకనామిక్స్ హానర్స్, బి.కామ్. కంప్యూటర్ అప్లికేషన్స్ హానర్స్, బి.ఎస్సి.కంప్యూటర్ సైన్స్ హానర్స్ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చన్నారు. ఆన్ లైన్ ద్వారా విద్యార్థులు ఈ నెల 20 వ తేదీ వరకు ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ నెల 23 వ తేదీ నుండి 26వ తేదీలోగా విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్స్‌లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ నెల 31న విద్యార్థులకు సీట్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. ఆగస్టు 1 వ తేదీన విద్యార్థులు కళాశాలలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని, అదే రోజు నుండి కళాశాల తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇతర వివరాలకు 79934 22489, 9490494532, 8520017815 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు తెలిపారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

విశాలాంధ్ర– కర్నూలు సిటీ: జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో జనాభా నియంత్రణ పై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతివేగంగా జనాభా పెరుగుతున్న రెండవ దేశంగా భారతదేశం భారతదేశం నిలిచిందని, ఇది నియంత్రించకపోతే ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధిక సంతతి వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరుల కొరతతో నిరక్షరాస్యత శాతం పెరుగుతుందన్నారు. మూఢ నమ్మకాలతో కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించక పోవడం వల్ల అనేక అనర్థాలు కలుగుతున్నాయని తెలిపారు. సరైన పోషక ఆహారం అందించలేక తల్లి, పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నా రన్నారు. యువతీ యువకులతో జనాభా నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు.

ఎమ్మెల్యే ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు

విశాలాంధ్ర – పెద్ద కడబూరు : మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశానికి హాజరై ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు దశరథ రాముడు, తలారి అంజీ విమర్శించారు. గురువారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హనుమాపురం, హెచ్ మురవణి గ్రామాలలో ఎంపీటీసీలు, చిన్నతుంబళం గ్రామ సర్పంచుల విషయంలో అధికారులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా అని, అప్పుడు ప్రోటోకాల్ గురించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటేనే ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ గుర్తుకొస్తుందా అని ఎద్దేవా చేశారు. ప్రోటోకాల్ పై అధికారులను బెదిరించడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామి, ఓబులేష్, హనుమన్న, తోక వీరాంజనేయులు, భగవంతప్ప, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి..

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ బాధితు రాలైన బాలి కకు న్యాయం చేయా లని గురువారం ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో మహిళా నాయకురాళ్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జరిదొడ్డి సుధాకర్ చేతిలో అత్యాచారానికి గురైన బాలికకు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం ఇచ్చి, ప్రభుత్వం నుంచి పరిహారం ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ మహిళా సమాఖ్య నగర నాయకులు ఆశా బేగం నాగేశమ్మ, సోఫియా, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, ఆదిలక్ష్మి, నాగరాజు, మహేష్‌లు ఉన్నారు.

కర్ణాటక అక్రమ మద్యాన్ని అరికట్టడమే అజెండా

విశాలాంధ్ర – ఆదోని రూరల్: కర్ణాటక ప్రాంతం నుంచి తర లించే అక్రమ మద్యాన్ని అరికట్టేందుకే యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని ట్రైనింగ్ డీఎస్పీ ధీరజ్, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, అడిషనల్ ఎస్పీ సెబ్ నాగరాజు ఉత్తర్వుల మేరకు, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి పర్యవేక్షణలో గురువారం కర్ణా టక అక్రమ మద్యం రవాణా, అమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని మండ లంలోని సంతే కుల్లూరు గ్రామ బస్టాండు వద్ద ఆస్పరి మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఆరేకంటి బోయ భీమలింగ,చిన్నప్పలు కర్ణాటక రాష్ట్రం నాగరహాల్ గ్రామం నుంచి వైన్ షాప్ లో ఆరు బాక్సులను కొని ఏపీ39యూకే6408 ఆటోలో తరలిస్తుండగా ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు,పెద్ద తుంబలం స్టేషన్ ఎస్ఐ చిన్న పీరయ్య లు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా పట్టుబడిన అక్రమ మద్యన్ని స్వాధీన పరుచుకుని ఆటోను సీజ్ చేశారు. మాధవరం రోడ్డు లోని కోసిగి క్రాస్ వద్ద కోసిగి గ్రామానికి చెందిన గోపాల్ 6 లిక్కర్ బాక్సులను ఏపీ21ఎస్ 0246టీవీఎస్ స్టార్ స్పోర్ట్స్ ద్విచక్ర వాహనంపై తరలిస్తూ పెద్ద తుంబలం గ్రామానికి చెందిన బోయ గోవిందు అనే వ్యక్తికి అమ్మేందుకు ఇంటిముందు 2లిక్కర్ బాక్సులను ద్విచక్ర వాహనంపై పెట్టుకుని ఉండగా దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం–14 బాక్సులను, ఆటో, ద్విచక్ర వాహనాన్ని స్వాదినపరుచుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర –ఆత్మకూరు రూరల్ : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఏ.రాయుడు అన్నారు. గురువారం వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజలకు తగు సూచనలు తెలియజేశారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి డయేరియా, మలేరియా,టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి పిల్లలు పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీళ్ల కలుషితం కావడం వలన ద్వారా వాంతులు, విరోచనాలు కావడం జరుగుతుంది ఇటువంటివి జరగకుండా ఉండాలంటే మనం తాగే నీటిని వేడి చేసుకుని వడగట్టి చల్లారాకా అందులో ఒక లీటర్ నీటికి ఒక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ వేసుకొని తాగడం ద్వారా శరీరంలో అతిసారశక్తిని పెంచుకోవచ్చన్నారు. ప్రజలు తమ ఇండ్లలో నీటి నిల్వ ఉండే ప్రదేశంలో శుభ్రపరచుకొని శానిటైజేషన్ చేపించుకోవాలన్నారు. వాంతులు,విరోచనాలు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రులకు వెళ్లి డాక్టర్లను సంప్రదించాలన్నారు. చిన్నపిల్లలు తినే చిరు తిండ్ల మీద ఈగలు దోమలు వాలు తుంటాయని ఈగలు వాలకుండా చూసుకోవలన్నారు ప్రాణాంతకమైన బ్యాక్టీరియా చేతి గోర్లలో ఉంటాయి కాబట్టి వాటిని కట్ చేసి ఏమైనా తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుకోవాలని పిల్లలకు చెప్పాలన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర – చాగలమర్రి: కిశోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆళ్ళగడ్డ ఐసిడిఎస్ సిడీపిఓ తేజేశ్వరి సూచించారు. చాగలమర్రిలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీడిపిఓ మాట్లాడుతూ కిషోర బాలికల ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మన ఆరోగ్యం మనం తీసుకునే జాగ్రత్తలపైనే ఆధారపడి వుంటుందన్నారు. రుతుక్రమం సమయంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి ఉందని ఆమె సూచించారు. పోషకాహారం, నులి పురుగుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత ఆరోగ్యం, రుతుక్రమం, బాలికల చట్టాలపై అవగాహన కలిగి ఉండే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహమందు వైద్య శిబిరం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట లక్ష్మమ్మ సహకారంతో కృష్ణా నగర్‌లోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహంనందు వైద్య శిబిరంను జరిగింది. జ్వరం, జలబు, దగ్గు, రక్తహీనత, అనీమియా, ఐరన్ లోపము ఉన్నవారికి మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలు సుమారు 200 మంది లబ్ది పొందారు. వైద్యులు డా.ఫర్హాన్ తబసమ్, వైద్య సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఈ సంక్షేమ హాస్టలును సందర్శించి ఆ హాస్టలులోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా తెలుసుకొని తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు శిక్షణ న్యాయాధికారులు పాల్గొన్నారు.

కౌలు కార్డులపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: మండలం పరిధిలోని కలుగొట్ల గ్రామంలో గురువారం కౌలు కార్డులపై అవగాహన కార్యక్రమం రైతు భరోసా కేంద్రాలలో నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ యజమానులు ఏలాంటి అభ్యంతరం లేకుండా కౌలు తీసుకున్న కౌలు రైతులకు కౌలు కార్డులు వచ్చేలాగా సహకరించాలని అవగాహన కల్పించడం అయినది. ఈ కౌలు కార్డులకు 11 నెలల వరకు మాత్రమే పరిమితి ఉంటుంది. తర్వాత వీటిపై ఎలాంటి చట్టబద్ధత ఉండదు. ఈ కౌలు కార్డు ఇవ్వడం వలన యజమానికి వర్తించే ,ప్రభుత్వం ద్వారా వచ్చేఅన్ని ప్రయోజనాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. తదుపరి ఈ కౌలు కార్డుల వలన కౌలు రైతులకు జరిగే ప్రయోజనాల గురించి తెలియజేయడమైనది. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు వారి యజమానిని సంప్రదించి కౌలు కార్డు పొందవలెనని తెలియజేయడమైనది. మండల వ్యవసాయ అధికారి నిరంజన్ తెలిపారు.

సాగునీటి హక్కులు, ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా కృషి చేయండి..

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : రాయలసీమ సమగ్రాభివృద్ధిలో కీలకమైన సాగునీటి హక్కుల పరిరక్షణ, ప్రాజెక్టుల సాధన లక్ష్యంగా కృషి చేయాలని ఆళ్ళగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియకు రాయల సీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అఖిల ప్రియను ఆమె స్వగృహంలో బొజ్జా దశరథరామిరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. రాయల సీమ సమగ్రాభివృద్ధికి చేపట్ట వలసిన కీలక అంశా లను, సమగ్ర సమాచారంతో కూడిన పత్రాన్ని సమితి నాయకులు ఎమ్మె ల్యేకు అందచేసారు. రాయల సీమ సాగునీటి ప్రాజెక్టు లు సమర్థవంతంగా పనిచేయ దానికి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన వివిధ చట్టబద్ధ మైన విధానపరమైన నిర్ణయాలు అమలు గురించి అఖిలప్రియకు బొజ్జా వివరించారు. శ్రీశైలం రిజర్వా యర్ కనీసం నీటి మట్టం 854 అడుగులుగా రూల్ కర్వ్, విద్యుత్ ఉత్పత్తికి నాగార్జునసాగర్ కు కేటాయిం చిన 264 టిఎంసీ లకు లోబడే విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాల అమలు అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావా లని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టులో పూడిక నివార ణకు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం 365 జీవో ద్వారా రాయలసీమలోని వివిధ ప్రాజెక్టుల కు సంబంధించిన 102 ప్యాకేజీలను అర్థాంతరంగా నిలుపుదల చేయడంతో రాయలసీమలోని వివిధ ప్రాజెక్టుల కు జరిగిన నష్టాన్ని అఖిలప్రియకు వివరించారు. ఈ జీవోతో గోరుకల్లు రిజర్వాయర్ కు సంబంధించిన కీలకమైన నిర్మాణాలు ఆగిపోవడంతో, ప్రాజెక్టు పరిస్థితి ఆందోళన కరంగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. కెసి కెనాల్ పరిరక్షణకే గాకుండా లక్షలాది ప్రజల త్రాగునీటి సమస్యను గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం ద్వారా తీర్చవచ్చని రిజర్వాయర్ నిర్మాణా నికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా కృషి చేయాలని కోరారు.

ప్రజా సమస్యలపై చర్యలు తప్పవు

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో అందజేస్తాం
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు పూనుకోవాలి
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

విశాలాంధ్ర –కల్లూరు: ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పందిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు నిత్యం సేవలు చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధికారులకు ఆదేశిం చారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యా లయ ఆవరణంలోని సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు బోయ శారద అధ్యక్షత వహించి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో పాలుపంచుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ఎప్పటికప్పుడు స్పందిస్తూ మెరుగైన వైద్యం అందించాలని 24 గంటలు వైద్యులు అందు బాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నియోజవర్గంలో ఆయా ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు శరవేయంగా జరుగుతున్నాయని వాహనదారులు ప్రజలు సమన్వయం పాటించి పనులకు సహకరించాలని గత ఐదేళ్ల కాలంలో రోడ్లు గుంతల మయంగా మారి వాహనాల రాకలపోకలకు తీవ్ర అంతరాయం కలిగేదని వాటి నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్ల నిధులు వేచించి రహ దారణ నిర్మాణాలు మరమ్మతులు చేవడుతు న్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమైనప్పు డు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో మమే కమై పరిష్కార దిశగా ముందుకెళ్లాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన బుద్ధి చెబుతామని వెల్లడించారు. మండలంలో వివిధ శాఖలలో పనిచేసే అధికారులు సత్ప్రవర్తనతో మెలిగి అభివృద్ధి పదం వైపు అడుగులు వేయాలని ప్రజలు ఏ సమస్యలు వచ్చినా నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవచ్చని ఆమె హామీ ఇచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో వీధిలైట్లు మంచినీరు డ్రైనేజీ తదితర సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హాయంలో సర్పంచుల నిధులను పక్కదోవ పట్టించి గ్రామాల అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ఎన్నికల విధుల కోసం వచ్చిన అధికారులు ఎన్నికల సమయంలో ఎంతగానో పాటుపడి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తు కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే కందిపప్పు, బియ్యం, పంపిణీకి శ్రీకారం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : జిల్లాలో సరసమైన ధరలలో నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈరోజు నుండి విక్రయించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొ న్నారు. గురువారం స్థానిక సి.క్యాంప్ సెంటర్‌లోని రైతు బజార్ లో సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల ప్రత్యేక కౌంటర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని, రైతు బజార్, సి క్యాంప్ సెంటర్, రైతు బజార్, వెంకటరమణ కాలనీ, రైతు బజార్, ఆదోని, మండి మార్కెట్ కర్నూల్ అర్బన్, మోర్ మార్కెట్, కర్నూలు, డి.మార్ట్, కర్నూలు, స్పెన్సర్స్ కర్నూలు, జ్యోతి మాల్, కర్నూలు, రిలయన్స్, కర్నూలు, మొత్తము 9 సెంటర్లలో ఈరోజు నుండి విక్రయాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కౌంటర్ల ద్వారా కొనుగోలు చేసే వినియోగదారులు ఆధార్ కారు, రేషన్ కార్డు తీసుకొని రావాలని, ఒక్కొక్కరికి కేజీ కందిపప్పు, ఐదు కేజీల బియ్యం, ఇస్తారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమునకు సహకరించిన మిల్లర్లకు,మండిబజార్ వర్తకులకు సూపర్ బజార్ల వారికి ప్రభుత్వం తరపున జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, డిఎస్ఓ కెవిఎస్ఎం ప్రసాద్, మార్కెటింగ్ ఎడి నారాయణమూర్తి, కల్లూరు తహసిల్దార్ మునివేలు, ఏఎస్ఓ రామాంజ నేయులు, ఎస్టేట్ అధికారి హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న రావుస్ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ ఎవరిని విడవకుండా ప్రతి ఒక్కరిని జన గణనలోకి తీసుకురావాలన్నది ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవ నినాదమని తెలిపారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ ప్రపంచ జనాభా నిరంతరం పెరుగుతున్నదని భూమి పెరగడం లేదని తద్వారా భవిష్యత్తులో అనేక సమస్యలకు దారితీస్తుందని అన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ప్రపంచ జనాభా నియంత్రించి వనరులు అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అఫ్నాన్, అమూల్య, అంజుం, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా మేఘన, చంద్రిక ప్రోత్సాహక బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, రావుస్ కళాశాల డైరెక్టర్ మౌని చంద్ర, ప్రిన్సిపల్ సుంకయ్య, లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, జోన్ చైర్మన్ ఎలెక్ట్ సుధాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు కశెట్టి చంద్రశేఖర్, పోసిన సుబ్బారావు, సుహాస్ రాఘవ, కళాశాల బాలికలు పాల్గొన్నారు.